’నిశ్చయంగా ధర్మము సులభమైనది’ఎవరైతే దాని పట్ల కఠినంగా వ్యవహరిస్తారో అది వారి పై పైచేయి సాధిస్తుంది (అతన్ని అలసటకు గురిచేస్తుంది) కాబట్టి ఋజుమార్గాన్ని అవలంభించండి,ధర్మానికి దగ్గరగా ఉండండి

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: ’నిశ్చయంగా ధర్మము సులభమైనది’ఎవరైతే దాని పట్ల కఠినంగా వ్యవహరిస్తారో అది వారి పై పైచేయి సాధిస్తుంది (అతన్ని అలసటకు గురిచేస్తుంది) కాబట్టి ఋజుమార్గాన్ని అవలంభించండి,ధర్మానికి దగ్గరగా ఉండండి, ప్రజలకు శుభవార్తలను అందించండి,అలాగే ఉదయం సాయంత్రం మరియు రాత్రుల్లో ఆరాధన ద్వారా సహాయాన్ని పొందండి. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు - ఇస్లాం ధర్మం తన అన్ని వ్యవహారాలలో సౌలభ్యము మరియు సులభతరం అనే విషయాల మీద నిర్మించబడింది. (ధర్మానుసరణలో) ఏదైనా ఆచరణను పరిపూర్ణంగా ఆచరించగల సమర్థ, సామర్థ్యము లేకపోవడం మరియు స్వంత అవసరాలు అనేవి సౌలభ్యాన్ని తప్పనిసరి చేస్తాయి. ఎందుకంటే ధర్మానికి సంబంధించిన ఆచరణలలో (ఆచరణను కఠినంగా ఆచరించడం, అందులో) లోతుగా మునిగిపోవడం, ఆ ఆచరణలో సౌమ్యతకు దూరం కావడం అనేది – ఆ ఆచరణలో అసమర్థతకు దారి తీస్తుంది. ఆ కారణంగా అతడు ఆ ఆచరణను ఆచరించుట పూర్తిగా ఆపివేయవచ్చు, లేదా అందులో కొంత భాగాన్ని నిలిపివేయవచ్చు. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ధర్మాన్ని అనుసరించుటలో, ధర్మానికి చెందిన ఆచరణలను ఆచరించుటలో ‘అతి’ చేయరాదని (ధర్మాన్ని అనుసరించుట తనపై కఠినం చేసుకోరాదని), సౌలభ్యపు మార్గాన్ని అనుసరించాలని హితబోధ చేసినారు. అయితే దాసుడు తనపై విధి చేయబడిన ధార్మిక ఆచరణలను ఆచరించుటలో ఎక్కడా తక్కువ చేయరాదని; అలాగే (ఆచరించుటలో) తన శక్తి సామర్థ్యాలకు మించిన భారాన్ని తనపై వేసుకోరాదని; అలాగే ఏదైనా (ధార్మిక) ఆచరణను పరిపూర్ణంగా ఆచరించలేకపోతే, పరిపూర్ణత్వానికి సాధ్యమైనంత దగ్గరగా ఉండేలా కృషి చేయాలని హితబోధ చేసినారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నిరంతరం చేసే (ధార్మిక) ఆచరణకు 'అది చిన్నదైనా, దానిని పూర్తిగా ఆచరించగల సామర్థ్యం లేని వారికి' గొప్ప ప్రతిఫలం గురించి శుభవార్త అందించారు. ఎందుకంటే ఆ అసమర్ధతలో అతని ప్రమేయం ఏమీ లేకపోయినట్లైతే, అతనికి లభించే ప్రతిఫలంలో కూడా తక్కువ చేయుట జరుగదు. వాస్తవములో ఈ ప్రపంచము, పరలోకానికి బదిలీ కావడానికి ఒక ప్రయాణము స్థలము వంటిది. కనుక ఈ నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడానికి మూడు క్లిష్ట సమయాలలో అల్లాహ్ యొక్క సహాయాన్ని అర్థించమని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆదేశిస్తున్నారు. మొదటిది: ప్రాతఃకాల సమయమున: దినపు ప్రారంభ సమయములో; ఫజ్ర్ నమాజుకు మరియు సూర్యుడు ఉదయించడానికి మధ్య. రెండవది: అపరాహ్ణ సమయమున అంటే మిట్టమధ్యాహ్నం తరువాత. మూడవది: రాత్రి సమయాన: రాత్రి మొత్తము భాగము కానీ, లేక రాత్రిలో కొద్ది భాగము కానీ. ఎందుకంటే రాత్రి పూట (ఆరాధనకు సంబంధించిన) ఏ ఆచరణ అయినా, పగటితో పోలిస్తే, కష్టంతో కూడినదై ఉంటుంది. అందుకని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ హదీథులో “రాత్రిలో కొద్ది భాగము” అని ఆదేశించినారు.